



ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు, పూజాకార్యక్రమాల్లో మదన్‌లాల్, నాయకులు, చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఊరూరా ఘనస్వాగతం

కొణిజర్ల, నవంబర్18: మండలంలోని ఉప్పలచెలక, విక్రంనగర్ తదితర గ్రామాల కాంగ్రెస్‌తో పాటు, వివిధ పార్టీలకు చెందిన 60 కుటుంబాల వారు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మదన్‌లాల్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండదండలు ఉంటాయన్నారు. సర్పంచ్ బీ.మాన్‌సింగ్, పోట్ల శ్రీనివాసరావు, కిలారు మాధవరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

కొణిజర్ల, నవంబర్18: 'గులాబిలా జాతరే జాతర.. మంచి పనులు చేసినాడో రామక్కా.. మళ్లీ సారే వస్తడే రామక్కా..' అనే పాటకు మహిళా కార్యకర్తలు ఆడిపాడారు. మదన్‌లాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అంజనాపురం, గుబ్బగుర్తి, తదితర గ్రామాల్లో మహిళలు భారీసంఖ్యలో హాజరయ్యారు. యువతులు రామక్క పాటకు ఆడిపాడి చిందులేశారు. ఇదిలా ఉండగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ద్విచక్ర వాహనాలపై గులాబి కండువాతో రామక్క పాటకు చిందులేశారు. ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఎంపీ నామా, మదన్‌లాల్ పరామర్శ

కొణిజర్ల, నవంబర్18: మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన వడ్లమూడి నాగభూషణం(80)ను ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ శనివారం పరామర్శించారు. మదన్‌లాల్‌కు ఓటు వేయాలని కోరారు. వీరి వెంట నాయకులు పోట్ల కవిత, పోట్ల శ్రీను, మోరంపూడి ప్రసాద్, తాటి శ్రీను, మీర్జా రోశన్‌బేగ్, సాయిన్ని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, నవంబర్18: వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ ఎన్నికల ప్రచారానికి ఊరూరా విశేష స్పందన లభించింది. మండలంలో మూడోవిడత ప్రచారంలో భాగంగా ఆయన ఉప్పలచెలక, విక్రమ్‌నగర్, గద్దలగూడెం, అంజనాపురం, గుబ్బగుర్తి, పెద్దరాంపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా సాయంత్రం లక్ష్మీపురం, మంగాపురం, మేకాలకుంట, సింగరాయపాలెంలో ప్రచారం కొనసాగింది. బీఆర్ఎస్ శ్రేణులు, డప్పువాయిద్యాలు, కోలాట నృత్యాలతో స్వాగతం పలికారు. పలుగ్రామాల్లో మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలకగా గద్దలగూడెం, అంజనాపురం, గుబ్బగుర్తి గ్రామాల్లో చర్చి, రామాలయం ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు.



పాటకు చిందులేస్తున్న యువతి, మహిళలు



ద్విచక్ర వాహనంపై కార్యకర్త నృత్యం

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

కారేపల్లి,నవంబర్ 18 : మండల కేంద్రంలోని కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉసిరికాయలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు కన్నాభిరావు శనివారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి స్థానిక అధికారులకు పలు సలహాలు,సూచనలు చేశారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మరుగుదొడ్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో టెంట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు పోలింగ్‌బూత్‌లోకి వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక సిబ్బందితో వీల్ చైర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు, ఆర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

కొణిజర్ల, నవంబర్18: మండల పరిధిలోని తీగలబంజర, రత్నాపురం, అల్లీపురం, సింగరాయపాలెం, గుబ్బగుర్తి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టడతామన్నారు. కార్యక్రమంలో వైరా సీఐ సూరజ్, ఎస్సై శంకర్‌రావు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ కవాతు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

# ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు




వైరారూరల్ : గోవిందాపురంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, తాటిపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరారూరల్, నవంబర్18 : గోవిందాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జర్లపూడి దేవరాజు, నర్సింహారావు, రామాల కనకరత్నం, పెరవలపల్లి వెంకన్న, బుద్దా రవి, గుజ్జర్లపూడి ప్రభాకర్, రామాల రవి, ఖమ్మం ప్రకాష్, ఓర్సు కృష్ణ, రామాల ప్రకాశ్, పల్లపు రాము, సునీల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తాటిపూడి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పెద్ద భద్రయ్య బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్18 : వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 13వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




వైరాటౌన్ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు